RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :347 | పేజీలు 8
శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 | epaper.manasakshi.in | వెల: రూ. 1.00



## కొడంగల్‌తో సమానంగా
# కామారెడ్డి అభివృద్ధి

- ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- 100 ఏళ్ళలో రాని భారీ వరద వచ్చింది.
- వరద నష్టం పై పూర్తిస్థాయి అంచనాలను అధికారులు తయారు చేయాలి.
- వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం.
- కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి.
- వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సిఎం రేవంత్ రెడ్డి.

కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం నష్టపోయిన రైతులను ఆదుకుంటాం నష్టపోయిన విద్యార్థులకు భరోసా జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్

అధికారులు సమన్వయంతో పనిచేయాలి కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



2లో



# తదుపరి తరం సంస్కరణలు అవసరం

- అందుకే జిఎస్టీ సంస్కరణకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



2లో..



2లో..

## కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం
### ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.



## పంజాబ్ వరదల్లో 37మంది మృత్యువాత



2లో..

## తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి

- వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి
- దాదాపు రూ.5,018 కోట్ల
- విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల



2లో..

## యూరియా కోసం
# ఆందోళన

### గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం



# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

- ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా
- రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా
- ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు
- 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు
- పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు
- ఎపిఏ కేబినెట్ కీలక నిర్ణయాలు

2లో..

రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది.



2లో..

భారీగా తరలివచ్చిన భక్తజనం

## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద
# భక్తజనసంద్రం

# తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి



న్యూఢిల్లీ: ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు.

తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ-ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు
విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు.
త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# కోడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి

కామారెడ్డి సెప్టెంబర్ 04, మన సాక్షి :



కామారెడ్డి జిల్లాలో 100 ఏళ్ళలో రాని, భారీ వరద వచ్చిందని ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటామని, సీఎం రేవంత్ రెడ్డి హామీ అన్నారు. కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల, సందర్శించే కార్యక్రమంలో భాగంగా. కామారెడ్డి జిల్లా పర్యటన నిమిత్తం, తాడ్వాయి మండలం ఎర్రపహెడ్ , హెలిప్యాడ్ ద్వారా చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి .బృందానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హన్మంతు, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఘనంగా స్వాగతం పలికారు. కామారెడ్డి జిల్లాలోని ఇటీవల, కురిసిన వర్షాలతో లింగంపేట్ మండలంలోని లింగంపల్లి, కురుడు బ్రిడ్జి, బుడిగిడ గ్రామంలోని దెబ్బతిన్న పంట పొలాలు , కామారెడ్డి పట్టణం లోని జి ఆర్ కాలనీ లో దెబ్బతిన్న రోడ్లు, ముంపుకు గురైన భవనాలను గురువారం పరిశీలించారు. జి ఆర్ కాలనీలో వరద ప్రవాహం వల్ల ,దెబ్బతిన్న 100 కుటుంబాలకు 11 వేల 500 రూపాయల చొప్పున ,నష్టపరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... వరదల సమయంలో, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ,ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు.
కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్య రాగానే , అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని ,వరద ముప్పు ప్రాంతాలలో నాయకులు ఆయా శాఖల అధికారులను, సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు.
కామారెడ్డి పట్టణంలో ముంపుకు ,గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం, మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ,సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు, రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.
ప్రైవేట్ పాఠశాలలు చదివే పిల్లలు కూడా, వరదల వల్ల పుస్తకాలు కోల్పోయారని కలెక్టరేట్ నిధుల నుంచి, వెంటనే మంజూరు చేయాలన్నారు. వరద బాధితుల సహాయార్థం, స్థానికంగా ఉన్న పరిశ్రమలతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులను సమర్థనీయంగా వినియోగించాలని సూచించారు.
కామారెడ్డి నియోజకవర్గాన్ని కొడంగల్ స్థాయిలో, అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల కష్టాలలో అండగా ఉండేందుకు, తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారు. 103 సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని, దృఢంగా ఉందని అన్నారు.
వరదల వల్ల తెగిపోయిన రోడ్లు బ్రిడ్జి లను, మరమ్మత్తు వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. వరదల వల్ల ఇండ్లు కోల్పోయిన వారికి, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. వరదల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు వెంటనే ,ఐదు లక్షల నష్టపరిహారం విడుదల చేసి బాధితులకు అందజేయాలన్నారు. పశు సంపద నష్టపోయిన రైతులకు, కూడా పరిహారం అందించాలని.ఇండ్లలోకి నీళ్లు వచ్చిన వారికి, పరిహారం అందేలా చూడాలని, జిల్లా కలెక్టర్, ఆయా శాఖల అధికారులు స్వయంగా కాలనీలను తనిఖీ చేస్తూ, ఎవరు మిస్ కాకుండా అందరికీ పరిహారం అందించాలని అన్నారు. లింగంపేట్ మండలంలో ఆర్%అ%బీ వంతెన, తాత్కాలిక మర మ్మత్తులతో ,సరిపెట్టకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా, బ్రిడ్జి కమ్ బ్యారేజ్ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యాం తరహాలో నిర్మించేందుకు, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని. పూర్తి స్థాయి అంచనాలతో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు. 100 సంవత్సరాల్లో రానంత భారీ వరద వచ్చిందని, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ప్రజలను పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. వరదల వల్ల పంట పొలాల్లోకి వచ్చిన ఇసుక మేటలు తొలగిస్తామని, వరద నష్టం పై అధికారులు అంచనా సమర్పించిన వెంటనే పంట పొలాలకు నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ..... ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ,సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు.తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల, ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని, చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడమని తెలిపారు. హైవే రోడ్డు దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన, ఇతర రాష్ట్రాల వాహనదారులు,ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు .
పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... వరదల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా, గతంలో రాలేకపోయామని , పోచారం, నిజం సాగర్ ప్రాజెక్టులు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి ,చర్యలు చేపట్టామని తెలిపారు..
వరదల వల్ల కామారెడ్డి జిల్లా లో ,తీవ్ర నష్టం జరిగిందని , ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం, అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని. దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే, ప్రజల ప్రాణాల సంరక్షించుకున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు,
అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారిందన్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి
రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి.



# యూరియా కోసం ఆందోలన

## గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి

మహబూబాబాద్: యూరియ కోసం ఆందోళనకి దిగిన రైతులు మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రాళ్ల దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు గోదాంపై
దాడి చేసి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. యూరియా స్టాక్ ఉన్నప్పటికీ విక్రయించలేదని రైతులు ఆరోపించారు. గ్రోమోర్ సెంటర్ ముందు కర్రలు వేసి నిప్పు పెట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు... యూరియా బస్తాలు తీసుకెళ్తున్న రైతులను అడ్డుకున్నారు.

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల,
పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు- చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య



నాగర్‌కర్నూల్:నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని
వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

## భారీగా తరలివచ్చిన భక్తజనం



హైదరాబాద్: ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేం దుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు.

# నిమజ్జన శోభాయాత్రకు పటిష్ట బందోబస్తుతో సర్వం సిద్ధం

**ఊరేగింపులో డి.జే.లకు అనుమతి లేదు**

**ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఆంక్షలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ, సెప్టెంబర్ 04,మన సాక్షి:**

జిల్లా వ్యాప్తంగా వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపథ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 950 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా 1 టౌన్ పట్టణ కేంద్రంలో స్టార్ ఫంక్షన్ హల్ లో సిబ్బందికి ఏర్పాటు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శోభ యాత్ర సమయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన ప్రదేశంలో ఉంటూ విధులు నిర్వర్తించాలని తెలిపారు.శోభ యాత్ర వెళ్ళే మార్గంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.శోభ యాత్ర సమయంలో మజీద్లు,దర్గాలలు, చర్చీల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.నిమర్జనం జరిగే ప్రదేశాలు చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా చూడాలని తెలిపారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది తక్షణం స్పందించాలని పలు చూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డి.జె.లు వినియోగిస్తే, అట్టి డి.జె. లను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందాని ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం

**రామసముద్రం,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గురు వారం కోలాహాలంగా వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు నిమర్జనం జరిగింది.స్థానిక కాలనీ వాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు విగ్రహానికి పూజా కార్యాక్రమాలు నిర్వహించి కాలనీ యువతి యువకులు అరచేతిలో కర్పూర హారతులు తీసి స్వామి వారిని ట్రాక్టర్ పై పెట్టి పురవీదుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. బొజ్జ గణపయ్య ముందు ఏ ఎస్ కాలనీ యువతీ యువకులు పలు రకాల వాయుధ్యాలతో, కోలాటా లు, డాన్సులతో రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా వెళ్లారు. ప్రత్యేక ఆకర్షణగా తమిళనాడు నుండి తెప్పించిన పటాకీ సెబ్దం వచ్చే మిషన్ తెప్పించారు. దానిలో రంగు రంగు కాగితాలు వేసి మిషన్ ఆన్ చేయగానే భారీ సెబ్దం తో పేలేది అది చూసి భక్తులు పరవశించి పోయారు. ప్రత్యేక ఆకర్షణగా తమిళనాడు, కాణిపాకం నుండి మహా గణపతి, ఈశ్వరుడు, పార్వతిదేవి ఆధిపరాశక్తి దేవి వేషధారనతో చూపరులను ఆకట్టుకున్నారు. అంబేద్కర్ సర్కిల్ నందు బాణాసంచాలు కాలుస్తూ జై గణేష్ మహారాజ్ కి జై వినాయక జై జై వినాయక అంటూ భక్తులు పరవశించి పోయారు. అనంతరం వినాయకుని నిమర్జనం ప్రశాంతంగా జరిగింది.ఏ ఎస్ కాలనీ మహా గణపతి ని నిమర్జనం పర్వదినం రోజున ఎస్సై రమేష్ బాబు స్వామిని దర్శించు కున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో వినాయక నిమర్జనం కార్యక్రమం జరిగింది. ఏ ఎస్ కాలనీ వారిచే భక్తులకు అన్నదానం నిర్వహించారు.అలాగే ఎగువ హరిజనవాడలో కోలాహాలంగా ఉట్లోత్సవం నిమర్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యువతీ యువకులు రంగులు చల్లుకుంటూ పురవీదుల్లో స్వామిని ఊరేగింపుచేసి చెరువులో స్వామిని నిమర్జనం చేశారు.

## ఏసీబీకి పట్టుబడిన జిల్లా మత్స్యశాఖ అధికారి

**నల్లగొండ,సెప్టెంబర్ 04,మన సాక్షి.**



నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత రెడ్డి గురువారం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యుల నమోదుకుగాను సొసైటీ ప్రతినిధుల నుండి 20వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆమెను నాంపల్లి కోర్టులో హాజరు పరిచి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాగాఅవినీతి అధికారులపై ఏసీబీ అధికారులకు ఏ సమయంలోనైనా ఫోన్ చేయవచ్చని ఫిర్యాదు దారయుని పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఎసిబి అధికారులు తెలిపారు 9440 446106 నెంబర్ గాని ట్విట్టర్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సు కిందపడి చిన్నారి మృతి

**నల్లగొండ, సెప్టెంబర్ 04, మన సాక్షి:**



ప్రైవేట్ స్కూల్ బస్సు కిందపడి ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన నల్లగొండ సమీపంలోని దుప్పలపల్లి రోడ్డులో జరిగింది. పట్టణానికి చెందిన మాస్టర్ మైండ్ స్కూల్ బస్సు దుప్పలపల్లిలో విద్యార్థులను తీసుకువెళ్లడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు తొరగలు గ్రామానికి చెందిన జశ్విత 4 అనే చిన్నారి బస్సు చక్రం కిందపడి అక్కడికక్కడే మరణించింది, చిన్నారిని వెంటనే ఆసుపత్రికి పంపగా అప్పటికే పాప మరణించినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నప్రసాద వితరణ



**చింతపల్లి,సెప్టెంబర్ 04, మన సాక్షి:**

చింతపల్లి మండల కేంద్రంలోని గత 20 సంవత్సరాలుగా బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల నుండి గణనాథుడికి పూజలు నిర్వహిస్తూ నైవేద్యాలు సమర్పిస్తున్నారు. బుధవారం 108 నైవేద్య ప్రసాదాలు స్వామివారికి భక్తులు అందజేశారు. గురువారం మండల కేంద్రంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ప్రతినిత్యం సాయంకాలం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి భజన పాటలు,భక్తి గీతాలతో కోలాటం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం బాల గణేష్ నిమజ్జనం జరుగుతున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనం

**కురబలకోట, సెప్టెంబర్ 04, మన సాక్షి:**

వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో అంగళ్లుకు చెందిన యువ నాయకులు ఎస్బీఆర్ (శెట్టి బానుప్రకాష్) సహకారంతో గురువారం ఘనంగా గణనాథుని నిమజ్జనం నిర్వహించారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ మండల కీలక నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, కురబలకోట రాజశేఖర్ ప్రత్యేక పూజలు జరిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐక్యతతో జరపుకునే పండగలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**నల్లగొండ, సెప్టెంబర్ 04,మన సాక్షి:**




వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను భాజపా వక్రీకరిస్తుందనసిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాని వీర తెలంగాణ సాయుధ పోరాటంలో గాని భాజపా నాయకులు ఎవరు పాల్గొనలేదని చెప్పారు. ప్రజల చరిత్రను వక్రీకరించడంలో భాజపా అందవేసిన చేయిగా ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడానికి తప్పుపట్టారు. ఆ పోరాటము అంతా దున్నేవాడికే భూమి మరియు స్వేచ్ఛ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. భూమి బుక్తి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, వార్షికోత్సవ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టు అయినా శ్రీశైలం సొరంగం మార్గం పనులను ప్రారంభించాలని, కాళ్ల పరిమితి నిర్ణయించి పూర్తి చేయాలన్నారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ మాట్లాడుతూలి రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగానికి యూరియా కొరత లేకుండా బాధ్యత తీసుకుని విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని వారు సూచించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏ ఎమ్ ఆర్ పి, బ్రాహ్మణ వెళ్ళాముల ప్రాజెక్టు కింద ఉన్న అన్ని చెరువులను కుంటలను నింపాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య, డబ్బికారి మల్లేశం బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక శోభాయాత్ర

**కంగ్టి, సెప్టెంబర్ 04, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో గురువారం 9వ రోజులుగా ఘనంగా పూజలు అందుకున్న గణనాధథుడిని గంగమ్మ వాడికి చేర్చారు. పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక ప్రతిమల్లో కొన్నింటిని గురువారం చెరువులు, కుంటలకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు హారతులు నైవేద్యాలు సమర్పించారు. గ్రామంలో శోభాయ మనంగా అలంకరించిన విగ్రహాలను ఊరేగింపుగా తరలించారు.9 రోజులు నిర్విఘ్నంగా భక్తుల విశేష పూజలు అందుకున్న గణనాథుడు నిమజ్జనానికై బయలుదేరాడు గణనాథుడు బండి వెనుక బండిలో గణనాథుడు ట్రాక్టర్లలో విశేషంగా గ్రామ పూర విధుల్లో తింపుతూ ప్రశాంత వాతావరణంలో భక్తుల డప్పు వాయిద్యాలతో కోలాటలు ఆడుతూ నీరాజనాలు పలుకుతూ ఊరేగింపు కొనసాగింది.ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు గ్రామ ప్రజలు యువజన సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**శాలిగౌరారం,సెప్టెంబర్ 04,మన సాక్షి:**




విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని హైదరాబాద్ చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిన అశోక్ గౌడ్ అన్నారు.శాలిగౌరారం మండలంలోని ఊట్కూరు జడ్పి, ప్రాథమిక పాఠశాల, శాలిగౌరారం ప్రాథమిక పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్,పెన్నులు, స్టేషనరీ ని అశోక్ గౌడ్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను విద్యలో ప్రోత్సహించడానికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు.విద్యార్థులు చక్కగా చదువుకొని జ్ఞానవంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో చీర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆకుల ఉదయ్ కుమార్,కీర్తి కుమార్, హిమబిందు,ప్రదీప్, సురేష్,ప్రధానోపాధ్యాయులు జెరిపోతుల సత్యనారాయణ, పెరుమాండ్ల ప్రభాకర్, కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల రక్తదానం అభినందనీయం

**నల్లగొండ ,సెప్టెంబర్ 04, మన సాక్షి.**




ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు నందు మెగా రక్తదాన శిబిరాన్ని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి,ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.రక్తదానం వలన ఆపదలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటమే కాక , రక్తదానం చేయడం పట్ల ఉన్న అపోహలను తొలగించిన వారవుతారని అన్నారు. సామాజిక సేవ చేయడంలో టిఎస్‌యుటిఎఫ్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమాజాన్ని భాగస్వామ్యం చేసుకుని ఉద్యమిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రక్తదానశిబిరాన్ని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి, టిజిఈజెఏసి నల్లగొండ జిల్లా ఛైర్మన్ నాగిళ్ల మురళి, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లాఅధ్యక్ష,ప్రధానకార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి,పెరుమాళ్ల వెంకటేశం,టిఎన్జీఓ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు భిక్షం,వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణదేవె, టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నలపరాజు వెంకన్న, రాచమల్ల రమాదేవి,పగిళ్ల సైదులు, కొమ్రరాజు సైదులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం. మురళయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ టిఎస్‌యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**గుర్రంపోడు, సెప్టెంబర్ 04, మన సాక్షి:**



యూరియా కోసం నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో దేవరకొండ-నల్గొండ , రహదారిపై అన్నదాతలు గురువారం రోజున ఆందోళనకు దిగారు. యూరియా బస్తా పంపిణీలో వ్యవసాయాధికారులు, ఫెర్టిలైజర్స్ షాపుల యజమానుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. మహిళ రైతులు ప్రభుత్వం పై దుమ్ము ఎత్తిపోశారు,పనులు వదిలి పెట్టుకొని రోజుల తరబడి యూరియా కోసం వస్తే వ్యవసాయాధికారులు, ఫెర్టిలైజర్, రైతు సేవా కేంద్రాల నిర్వాహకులు తమను పట్టించుకోకుండా ఒకరిపై ఒకరు నెపం పెడుతూ తమకు యూరియాను ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు చెందాల్సిన యూరియాను అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. రైతుల ఆందోళన కారణంగా రాకపోకల అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యింది. స్థానిక ఎస్సై ,ఏవో లకు తెలవడంతో రైతులకు నచ్చజెప్పడంతో పాటు, రైతులకు టోకెన్లు పంపిణీ చేయడం జరిగింది. యూరియా బస్తాలు అందరికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు అందోళన విరమించారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**సూర్యాపేట,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులదేనని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం గురువారం కేక్ కట్ చేసి అధ్యాపకులను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడి నుంచి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా, ఎన్నో పదవులు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొని ఆడారు. తల్లి జన్మనిస్తే, తండ్రి నడవడికను, ఉపాధ్యాయుడు క్రమశిక్షణను, జ్ఞానాన్ని కల్పిస్తాడని అన్నారు. విద్యార్థి, విద్యార్థునులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యసాధన వైపు దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గంజికుంట్ల గోపీనాథ్, ఉయ్యాల నరసయ్య, కె, వెంకట్, ఆవుల అంజయ్య, రమేష్, మల్లారెడ్డి, రవళి, అధ్యాపకేతర సిబ్బంది కోడి లింగయ్య, నాగరాజు, ప్రకాష్, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సి.సి కెమెరాల నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభయాత్ర

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 04, మన సాక్షి :**




గణేశ్ నిమజ్జమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని సీసీ కెమెరాల నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ లోని సీసీ కెమెరాల పనితీరును ఎస్పీ పరిశీలించారు.

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అందరూ తక్కువ సౌండ్ బాక్స్ లు, సంప్రదాయ పద్ధతులలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలను ఉట్కూర్, మక్తల్, కోస్గి, మరికల్ మండల కేంద్రాల్లోని సిసి కెమెరాలను జిల్లా కమాండ్ కంట్రోల్ అనుసంధానం చేయడం జరిగిందని ఇక్కడ నుండి, హైదరాబాదు లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించడం జరిగిందని తెలిపారు. అక్కడే నుండి నిమజ్జన శోభాయాత్రను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, గణేష్ మంటపాలను జియో ట్యాగ్ చేయడం జరిగిందని, గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు జిల్లా పరిధిలో మొత్తం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**గోదావరిఖని,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



స్థానిక గంగా నగరంలోని గోదావరి బ్రిడ్జి వద్ద శుక్రవారం జరగనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సాఫీగా, శాంతియుతంగా సాగేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు క్రమశిక్షణ పాటించాలని, చిన్నారులు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహిస్తే గోదావరి తీరం మరోసారి భక్తిశ్రద్ధలతో నిండిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, ఎసిపి మడత రమేష్, మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం



**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 04, మన సాక్షి :**

పట్టణంలోని శ్రీ హంసవాహిని స్కూల్లో చెవితి గడియల్లో ప్రతిష్టించిన గణనాథుని నవరాత్రుల పూజలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గురువారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు అనంతరం శోభాయాత్రగా కొండారెడ్డిపల్లి చెరువుకు తీసుకువెళ్లారు. భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ దైవభక్తి పాటలకు నృత్యాలు చేస్తూ ముందుకు కదలారు. అనంతరం గణనాథుని చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు చిన్నారులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల, విజయ, షమీనా, ఉదయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

**ఆమనగల్లు,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



ఆమనగల్లు మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో గురువారము ప్రాథమి కొన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయలకు వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహిచారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమనగల్లు మండల విధ్యాధికారి పాండు నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ ఒక ఉద్యోగి సంస్థను విడిచిపెట్టి వెళ్ళి పోతున్నప్పుడు వారు చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమాలే వీడ్కోలు సమావేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి,ఉపంధ్యాయులు శ్రీకాంత్, ప్రియాంక,సంధ్య,లు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబర్ 04, మన సాక్షి :**



జిల్లా కేంద్రంలోని శాతవాహన కాలనీలో ఉర్దూభవన్ లో గురువారం హైయత్ కేర్ ఫార్మసి, హైయత్ కేర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు. రక్తదాన శిభిరంలో పాల్గొన్నావారికి సర్టిఫికెట్స్, పండ్లు అందించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రక్తదానంచేసి ఇతరులకు ప్రాణదాత లుగా నిలవాలని, రక్త దాన శిభిరం ఏర్పాటు చేసిన హైయత్ ఎడ్యుకేషనల్ చరిట్ర బుల్ ట్రస్ట్ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజుల్ హక్, మార్కెట్ చేర్మెన్ సదా శివా రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావ్ నామజీ జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు గందె ఉమాకాంత్, ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సలీమ్, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మైముద్ ఖురేషి, బీస్మా రాజ్ ఫౌ%శీ%డెషన్ చేర్మెన్ రాజ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు హైయత్ కేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చారిట్ర బుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయకుడికి ప్రత్యేక పూజలు



**శంకర్‌పల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు గణేష్ నగర్ లో మాజీ కౌన్సిలర్ బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు 52వ సారి ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాజీ కౌన్సిలర్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# జీఎస్టీ మదింపుతో పేద ప్రజలకు ఊరట

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 04, మన సాక్షి:-**



కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీ మండలి కమిటీ తీసుకువచ్చిన మదింపు తో దేశంలో పేదలు,మధ్య తరగతి ప్రజలు,రైతులకు పెద్ద ఊరట లభించిందనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. గురువారం నారాయణపేటలో తన కార్యాలయంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తో అట్టడుగు ప్రజలకు లాభం చేకూరుతుందని అంత్యోదయ పాలనకు పునాదులు పటిష్టం అయ్యాయని అన్నారు. ఇక నుంచి జీఎస్టీ లో 5 శాతం,18 శాతం స్లాబులే ఉంటాయని 12, 28 స్లాబులు మాయం అవుతాయని అన్నారు. ఈ మార్పుతో నిత్యావసరాలు తల నూనె,షాంపూ, టూత్ పేస్ట్,బ్రష్,షేవింగ్ క్రీమ్,వెన్న, నెయ్యి,మజ్జిగ పాల ఉత్పత్తులు, వంట సామాగ్రి, కుట్టు మిషన్లు ఇలా అనేక వస్తువుల పై ఇప్పటి వరకు ఉన్న 12 శాతం జీఎస్టీ ఇక నుంచి 5 శాతానికి తగ్గించడం జరిగిందని అన్నారు. అలాగే మందులు, ఆక్సిజన్, డయాగ్నొస్టిక్ ,గ్లుకో మీటర్, కళ్ళ జోడు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. వ్యక్తిగత భీమా, ఆరోగ్య భీమా, జీవిత భీమా పాలసీలు 18 శాతం నుంచి సున్నా శాతానికి తగ్గించడం హర్షణీయం అన్నారు. పెట్రోల్, డీజిల్, వాహనాలు,రవాణా కోసం వాడే వాహనాలకి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం గొప్ప నిర్ణయం అన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువులపై రాయితీ ఇవ్వడం శుభ సూచకం అన్నారు.

# భారతీయ సాంస్కృతికి చిహ్నాం గణేష్ నవరాత్రులు

**సికింద్రాబాద్,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



గణేష్ నవరాత్రుల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లోని పలు మండపాలలో వినాయకుని దర్శించుకున్న షెడ్యూల్ కులాల పరిరక్షణ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్టాలిన్ కృష్ణవేణి. లాలాపేట, తార్నాక, నాగార్జున కమిటీ హాల్ సండే మార్కెట్,సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి చిహ్నాం గణేష్ నవరాత్రి ఉత్సవాలు అని తెలిపారు. వినాయక చవితి మొదలు తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి ఉత్సవాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించి ఆయన ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ మండపాల నిర్వాహకులు స్టాలిన్ కృష్ణవేణిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాలిన్ కృష్ణవేణి బృందం,పద్మ,గోన,ఆది లక్ష్మి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆమనగల్లు,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

ఆమనగల్లు మండల పరిధిలోని మంగళ పల్లి గ్రామానికి చెందిన దరువుల శేఖర్ అనే యువకుడు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారము మృతి చెందిన విషయం మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, కృషయ్య గౌడ్,తిప్పిరెడ్డి కొండల్ రెడ్డి,గుమ్మల శేఖర్ రెడ్డి,సోలేటి మాధవ రెడ్డి,కాల్వకొలు గోపాల్, కొప్పు నర్సింహ,కొప్పు గణేష్, కొప్పు వినయ్, తానయ్య, మల్లయ్య,లు పాల్గొన్నారు.

# చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 04,వ్మన సాక్షి :**

నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కొండారెడ్డిపల్లి చెరువును ఎమ్మెల్యే చిట్టెం పరిణిక రెడ్డి బుధవారం సందర్శించారు. చెరువు దగ్గర గణేష్ నిమజ్జన ఏర్పాట్లు గురించి మునిసిపల్ మహేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నిమజ్జనం, రానున్న బతుకమ్మ నిమజ్జనాలను పురస్కరించుకొని మునిసిపల్ అధికారులు చెరువు దగ్గర చెత్తాచెదారాన్ని తొలగింప చేయాలని అక్కడ ఉన్న లైట్లు వెలిగేలా చూడాలని, చెరువు దగ్గర ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఏఈ. మహేష్ కు ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజ్ ఆర్టిఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, బండి ఆనంద్, మున్సిపల్ మేనేజర్ మహమ్మద్ అజీమ్, శానిటరీ ఇన్స్పెక్టర్ తిప్పన్న, సానిటరీ జవాన్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**కరీంనగర్,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించారు. పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్, షూ ధరించేలా చూడాలని, క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి ఉన్నారు.

# ఈవీఎం గోదాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కరీంనగర్,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను గురువారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నా%శీ%పల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరి సమాజ్ వినాయకుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 04, మన సాక్షి :**

జిల్లా కేంద్రం లోని సరాఫ్ బజార్ బాలాజీ మందిరంలో మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో బాలాజీ దేవాలయంలో ప్రతిష్టించిన వినాయకుడితోపాటు బాలాజీ మందిర్ లో వెంకటేశ్వర స్వామికు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరీ సమాజ్ వారు ఎమ్మెల్యే ను పూలమాల శాలువ తలపాగ తో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సంస్కృతి సాంప్రదాయం మైన ఆది పూజ్యుని ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజించి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్య క్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ సదా శివా రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్, ఆర్టివో బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, మాజీ మార్కెట్ చేర్మెన్ సరాఫ్ నాగరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సలీమ్, శ్రీనివాస్ లాహోటి తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయుల సమస్యల పై సమష్టి పోరాటం

**ఆమనగల్లు, సెప్టెంబర్ 04,మన సాక్షి:**



రంగారెడ్డి జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పని చేస్తుందని రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు అన్నారు. గురువారము ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకట నరసింహ ఫంక్షన్ హాల్లో ఆమనగల్లు బ్లాక్ స్థాయి పాత్రికేయల విస్తృత స్థాయి సమావేశం బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ఆహ్వాన కమిటీ చైర్మన్ సీలువేరు సురేష్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ జిల్లాలోని అందరి పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని గతంలోని సంఘాలకు భిన్నంగా జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ పని చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిలువేరు సురేష్ మాట్లాడుతూ ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా స్థాయి 3 వ మహాసభలు నిర్వహిస్తున్నా మని ఈ జిల్లా మహా సభలకు జిల్లాలోని నలుమూలల్లో ఉండే పాత్రికేయలులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బ్లాక్ సాయి సమన్వయ కమిటీ ఎన్నిక జిల్లా మహా సభలకు విజయ వంతం చేసేందుకు ఆమనగల్లు బ్లాక్ స్థాయిలో నూతనంగా సమన్వయ కమిటీని ఎంపిక చేశారు. సమన్వయ కమిటీకి అధ్యక్షులుగా ఎండి యునుస్, సభ్యులుగా దరువుల శంకర్, నరసింహ, చంద్రశేఖర్,చాట్ల యాదగిరి, తిరుపతి,చంద్ర కుమార్,మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు,జిల్లా మహాసభ ఆహ్వానం కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్,కన్వీనర్ గణేష్,జిల్లా కమిటీ సభ్యులు యూనుస్,కోట్ల వెంకటేష్,బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్,ఉపాధ్యక్షులు నరసింహ, చంద్రశేఖర్,కోశాధికారి చాట్ల యాదగిరి,పాత్రికేయులు చంద్రశేఖర్,సప్పిడి తిరుపతి, శేఖర్,శ్రీను, తిరుపతయ్య, రాజు, యాదగిరి,ఆఫీస్,కట్ట జంగయ్య, ఇమ్రాన్, యాదగిరి,లు ఉన్నారు.

## వాటర్ ట్యాంక్ ప్రారంభం



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యం తో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వాటర్ హెడ్ ఆఫ్ ఇండియా సంస్థ వారి సౌజన్యం తో రూ. 2 లక్షల 15 వేల రూపాయలతో నూతనంగా వాటర్ ట్యాంక్ ను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయం అని వారి సేవలు అమోఘం అని ,పేదలు నివసించే కాలనీలలో సామాజిక దృక్పథంతో సమాజ సేవ కై వారు చేస్తున్న సేవలు చాలా గొప్పవి అని పచ్చుడి చైర్మన్ గాంధీ కొనియాడారు. ఇక్కడి కాలనీ ప్రజలకు వాటర్ ట్యాంక్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా సమాజ హితం ప్రతి ఒక్కరు సామాజిక సేవలు చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**ఆమనగల్లు,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

ఆమనగల్లు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన సిరి గాని లాలయ్య గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో అతనికి రెండు కండ్ల నరాలు తెగిపోవాడంతో కంటి చూపు మండగించింది. ఈ విషయాన్ని పోలేపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్ తెలుసుకొని కంటి చూపు కోల్పోయిన లాలయ్య కుటుంబ సమస్యని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లాడు ఆయన సానుకూలంగా స్పందించి లాలయ్య ఇంటి నిర్మాణనికి సహాకారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, సోమరాజు, శ్రీరాములు, లాలయ్య, యాదయ్య, వెంకటయ్య,శ్రావణ్, లు ఉన్నారు.

## బోరు బావికి మరమ్మతులు



**గుర్రంపోడు, సెప్టెంబర్ 04, మన సాక్షి:**

గుర్రంపోడ్ మండలం తెరాటి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంటు వారి గూడెంలో గత వారం రోజుల క్రితం బోరుబావి పాడవడంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్ గురువారం బోరుబావికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చాడు. నిరూపయోగంగా ఉన్న వీధి లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసాడు. గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రాములు,, బోయిన సైదులు, శ్రీనయ్య, బుయ్య అంజయ్య, పెద్ద వెంకటయ్య, బుయ్య నరేష్, బుయ్య మహేష్, బుయ్య వెంకటయ్య, జింకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యంతో గర్భిణీ స్త్రీలు ఉండాలి

**శివంపేట,సెప్టెంబర్ 04,మన సాక్షి:**




గర్భిణీ స్త్రీలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఉద్దేశంతోనే వారికి ప్రోటీన్ ఐరన్ కిట్లను అందిస్తున్నామని నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజిరెడ్డి అన్నారు. శివంపేట మండలంలోని చండి రత్నాపూర్ శివంపేట గ్రామాల్లోనూ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ ఐరన్ కిట్లను అందజేశారు మన కేంద్రమైన శివంపేట లోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా స్వగృహంలో ఆయన గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సొంత ఖర్చులతో పంపిణీ చేశారు ఈ సందర్భంగా నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఆర్థికంగా లేక వారి పిల్లలు అనారోగ్యంతో వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశంతోనే తన సొంత ఖర్చులతో ప్రోటీన్ ఐరన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని అని చెప్పారు. వారికి అనారోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ముందుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను నవీన్ కుమార్ గుప్త నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి నవీన్ కుమార్ గుప్తా. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీ కాంతారావు. కమల పోల్ సింగ్. బి అంజయ్య. పి మాధవరెడ్డి. వారాల గణేష్. షేక్ అలీ. తరుణ్. కాముని శ్రీనివాస్. జీకే గౌడ్. గర్భిణీ స్త్రీలు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గణేశ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీక

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు సాంప్రదాయాలకు ప్రతీకగా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు. గణేశ నవరాత్రి వేడుకలు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఒక చోట చేర్చే సాంప్రదాయ పర్వదినాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గణేశ ఉత్సవాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు,సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలని గంగాధర్ రెడ్డి అన్నారు. ఈ స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక నేతలు, భక్తులు,మహిళలు, పిల్లలు, కాలనీ వాసులు, కార్యకర్తలు, గణేష్ మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) హాజరై శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్దంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్ మరియు సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు గారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆచార్య మీనా హరిహరన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు , బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జీ.వి. రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి..పదివేలు విరాళం

**ధర్మారం,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



ధర్మారం కేంద్రంలో బెస్తవాడలో ఉన్న గణనాధునికి 10 వేల రూపాయలు దేవి జనార్ధన్ విరాళం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవి అఖిల్, సోగాల తిరుపతి, దేవి కిషోర్ ,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం...ట్రాఫిక్ మళ్లింపులు

**కరీంనగర్,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



గణేష్ నిమజ్జనం సందర్భంగా కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రకటించారు. ప్రజలు, వాహనదారులు ఈ మళ్లింపులకు సహకరించి ప్రయాణ సౌలభ్యాన్ని పాటించాల్సిందిగా కోరారు. మానకొండూర్ మళ్లింపులు.. హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు మానకొండూర్ పల్లె బస్టాండ్ వద్ద నుంచి ముంజంపల్లి, పోరండ్ల వైపు మళ్లిస్తారు. ఆ తర్వాత తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రోడ్డుకు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లవచ్చని తెలిపారు. నిమజ్జనం తర్వాత తిరిగి వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో అంటే ముంజంపల్లి, పోరండ్ల మీదుగా తిమ్మాపూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లాలి. కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి మళ్లింపులు ఉండవు. అవి యథావిధిగా తమ మార్గంలో ప్రయాణించవచ్చు కొత్తపల్లి మళ్లింపులు.. జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద మల్కాపూర్, చింతకుంట, పద్మనగర్ ఎక్స్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి కరీంనగర్ పట్టణానికి మళ్లిస్తారు. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలకు అవసరమైనప్పుడు రేకుర్తి జంక్షన్ వద్ద యూనివర్సిటీ ఎక్స్ రోడ్డు, మల్కాపూర్ వైపు మళ్లించి, వెలిచల ఎక్స్ రోడ్డు వద్ద జగిత్యాల రోడ్డుకు చేరుకుంటారు. నిమజ్జనం పాయింట్ల వద్ద చింతకుంట కొత్తపల్లి లో నిమజ్జనం తర్వాత, ఈ పాయింట్ల వద్దకు వచ్చిన వాహనాలు యూ టర్న్ తీసుకుని అదే మార్గంలో కరీంనగర్‌కు తిరిగి వెళ్లాలి.

## శాంతియుతంగా గణపతి నవరాత్రి నిమజ్జనాలు

**ఆర్మూర్,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



ఆలూర్ మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు భారీ నిష్ఠతో నిర్వహించిన గణపతి నవరాత్రి పూజా కార్యక్రమాలు నిదానంగా ముగిశాయి. ఈ దినానికి ప్రత్యేకంగా డీజే అనుమతులు ఇవ్వని కారణంగా, జనం భక్తితో కూడిన భజనాలు, కొలాటాలు, దగ్గరుండే డోలు, సప్పులు, మంగళ హారతులతో వినాయకుడిని శాంతియుతంగా నిమజ్జనం చేశారు. ప్రతి సంవత్సరం వలె ఈ సారి కూడా ప్రదర్శన, వినోద కార్యక్రమాల కంటే ఆధ్యాత్మికతకే ప్రాధాన్యం ఇచ్చి, ఆరాతులతో కూడిన పూజా వేడుకలు చేపట్టబడినాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు పాల్గొని, వినాయకుని దర్శనం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వార్చిన గణపతి విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేసి, భక్తులు విద్య, సంపద మరియు ఆరోగ్య శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు .శాంతియుత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక పండుగల పరంపరలకు చక్కటి ఉదాహరణగా నిలిచినట్లు ఉన్నది.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**శంకర్‌పల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**




శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ ఆవరణలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుడి విధి అని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**కామారెడ్డి సెప్టెంబర్ 04,మన సాక్షి:**



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పంటలు, రహదారులు, గృహాలు, మౌలిక వసతులు ,తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు వేగవంతంగా చేపట్టారని , వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ,తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులని ఆదేశించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల జిల్లా అధికారులతో , నిర్వహించిన సమీక్ష సమావేశం గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ....ప్రజలకు చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలన యంత్రాంగం ,ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో ,అధికారులు చూపుతున్న చొరవను అభినందించిన సీఎం, వరద నష్టపరిహారానికి యుద్ధ ప్రాతిపదికన, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్ష ప్రభావానికి, నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి , కేంద్రానికి పంపాలని సూచించారు. పంటల నష్టం, గృహ నష్టం, రహదారుల దెబ్బతినడం, మౌలిక వసతుల పునరుద్ధరణకు , సంబంధించి ఖచ్చితమైన వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర యూత్ గణేష్ లడ్డు వేలం

**శంకర్‌పల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**




శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రుద్ర యూత్ ఆధ్వర్యంలో 14వ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 21 కేజీల లడ్డూను ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రామకృష్ణ స్నేహ దంపతులు 1లక్ష 11 వందల 11లకు కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డు విజేతను ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి లడ్డును అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ లడ్డూకు వచ్చిన నగదును సేవా కార్యక్రమాలకు, అనాథ శరణాయాలకు ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, మిరియాల రాజేశ్వర్ స్పందన ఉన్నారు.

# కష్టపడి చదివితే కలెక్టర్ అవుతారు

**అందోలు'కు రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకువస్తా**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ**



**అందోలు, సెప్టెంబర్ 04, మన సాక్షి:**

కష్టపడి చదివితే తప్పకుండా కలెక్టర్ అవుతారని, లక్ష్యాన్ని పెట్టుకుంటే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. మన జిల్లా కలెక్టర్ మీలాగే చదువుకొని కలెక్టర్ అయ్యిందని గుర్తు చేసారు. గురువారం అందోలు నియోజకవర్గంలోని అందోలు, చౌటకూరు మండలాల్లో రూ.31.24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. విద్యా సంస్థల్లో మున్సిపల్ శాఖ సిబ్బంది భాగస్వామ్యం అవసరమని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అందోల్ నియోజకవర్గం లో విద్యా ప్రగతిరి పెద్ద పీఠ వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అందోల్ నియోజకవర్గాన్ని విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల విద్యాసంస్థలు రానున్న మూడు సంవత్సరాల్లో దశల వారీగా పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాసంస్థల లో కావలసిన మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తున్నామన్నారు. ముందుగా చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ లో కోట్లతో నిర్మించనున్న కేజీబీవీ పాఠశాల భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సుల్తాన్పూర్ లో రూ .2.56కోట్ల తో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అందుల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ రెండు కోట్లతో నిర్మించనున్న స్వాగత తోరణం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.

అందంలోని మహిళా నర్సింగ్ కళాశాల మహిళా పాలిటెక్నిక్ కళాశాల కేజీబీవీ విద్యాసంస్థల వద్ద లక్షలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ను మంత్రి ప్రారంభించారు. అందోల్ కేజీబీవీ రూ.2.20 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పేరెంట్స్ వెయిటింగ్ హాల్ టాయిలెట్ బ్లాక్ లను మంత్రి ప్రారంభించారు. ఆందోల్ లో రూ.5.75 కోట్లతో నిర్మించనున్న రెవెన్యూ డివిజనల్ నూతన కార్యాలయ నిర్మాణం పనులకు శంకు మంత్రి శంకుస్థాపన చేశారు . ప్రభుత్వ విద్యాసంస్థలు శానిటేషన్ కార్యక్రమాలలో మున్సిపల్ సిబ్బంది సహకారం తీసుకొని విద్యాసంస్థల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సిబ్బందికి మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇళ్లను మంత్రి ఘనంగా ప్రారంభించారు. కొత్త మోడల్ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిస్తూ, లబ్ధిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సౌకర్యాలతో కూడిన గృహాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆర్ డి ఓ పాండు స్థానిక ప్రజాప్రతినిధులు, పిసిసి ఉపాధ్యక్షులు మరెల్లి సంగమేశ్వర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , ఎ.చిట్టిబాబు, సురేందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, పద్మనాభరెడ్డి, నాగరాజు, ప్రదీప్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచులు , మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



జిల్లాలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.జిల్లాలో పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, డి ఆర్ డి ఏ, డిపిఓ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో గల అన్ని పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు.గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలలో మంజూరు అయిన టాయిలెట్స్ ను వెంటనే పూర్తిచేసి వాటికి బిల్లులు త్వరగా చెల్లింపులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ఫేస్ లో మంజూరు అయి మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇండ్లు మొదలుపెట్టే విధంగా గ్రౌండ్ పనులు చేయించాలని, ఉపాధి హామీ పనులకు సంబంధించి వివిధ రకాల పనులను ఏపీవో, ఈసీ ల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించారు. అలాగే పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు త్వరగా డబ్బులు చెల్లించాలని హౌసింగ్ పీడిని ఆదేశించారు. త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ సిబ్బంది గురించి చర్చించి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి.వి. అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి,హౌసింగ్ పి డి సిద్దార్థ, డిపిఓ యాదగిరి, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, , హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వేములపల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ చౌకధర దుకాణాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు , గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన రేషన్ దుకాణాన్ని అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయ్య, గ్రామ శాఖ దేశి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీలర్ వెంకన్న, డీలర్స్ సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు , గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అర్జున్ చక్రవర్తి చిత్ర సినీ యూనిట్ సందడి

**సూర్యాపేట,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అర్జున్ చక్రవర్తి చరిత్రను ఆధారంగా చేసుకొని సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండ గ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన ముగిసిన అనంతరం చిత్ర డైరెక్టర్ చామకూరి విక్రాంత్ రుద్ర థియేటర్ కు వచ్చి అభిమానులతో తన అనుభవాలు పంచుకొని సినిమాపై అభిమానుల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. తాను ఈ చిత్రం తీసేందుకు 9సంవత్సరాలు కష్టపడ్డానని ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నేడు ఈ చిత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ చిత్రం డైరెక్టర్గా తనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని ఇప్పటికే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 250 థియేటర్లలో ప్రదర్శించబడుతున్న చిత్రానికి ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ జిల్లాకు చెందిన వాడిగా మొదట మీ నుంచి సినిమా విశేషాలు తెలుసుకునేందుకు మీ మధ్యకు వచ్చానని చెప్పారు. ఈ చిత్రంలో హీరోగా విజయరామరాజు, హీరోయిన్గా సిజారోజ్ లు నటించారని శ్రీనిగవ్వల లిరిక్స్ అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన డైరెక్టర్ విక్రాంత్ రుద్ర 2015లో ఐఐటి ఉద్యోగం 15లక్షల ప్యాకేజీ వదిలేసుకొని ఇంత మంచి చిత్రం తీయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ, సోదరుడు నరేష్, జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాంపాటి రాధాకృష్ణ, రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి యాదగిరి, చిత్ర యూనిట్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## యురియా కోసం రైతులు కష్టాలు

**చివ్వెంల,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

మండలంలో యూరియా సరఫరా లేకపోవడంతో అన్ని గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న చివ్వెంల మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో గత వారం రోజులుగా ఒకే ఒక రోజు యూరియా సరఫరా చేసినట్టు తెలుస్తుంది. సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు 200 నుండి 300 మంది రైతులు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ ప్రతి సంఘానికి కార్యాలయానికి రావడం రోజంతా ఎదురుచూసి తిరిగి వెళ్లడం జరుగుతుంది. నాలుగు రోజులుగా అధికారుల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేసిన పట్టించుకునే నాధుడు కరువయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. సరైన సమయంలో యూరియా వేయకపోతే పొలంలో పెరుగుదల లోపించి పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే యూరియా కూడా అధికారులు వారికి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ఇస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం ముందు మండల పరిధిలో అన్ని గ్రామాల రైతులు యూరియా కోసం రావడంతో పి ఏ సి ఎస్ కార్యాలయం రైతులతో నిండిపోయింది. సమంత అధికారులు తక్షణమే స్పందించి రైతులకు యూరియా అందజేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**నాచారం, సెప్టెంబర్ 04,మన సాక్షి:**



గణపతి నవరాత్రి ఉత్సవాలను నాచారం దుర్గానగర్ లోని బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ .కార్యక్రమంలో దుర్గా నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాలిగౌరారం,సెప్టెంబర్ 04,మన సాక్షి:**

గత నెలలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న శాలిగౌరారం కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేష్ కుటుంబానికి 2002-2003 బ్యాచ్ క్లాస్ మెంట్స్ అండగా నిలిచారు.మహేష్ తో కలిసి చదువుకున్న మిత్రులంతా ఒక్కటై 1 లక్ష 30 వేల రూపాయల ఆర్థిక సాయం ను మహేష్ భార్య స్వప్న కు గురువారం అందజేశారు. మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ బట్ట శ్రీనివాస్, రాపాక రాజు, తాందారి సోమేశ్,నిమ్మల శంకర్, వడ్లకొండ సైదులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని అర్హత

**గుర్రంపోడు, సెప్టెంబర్ 04, మన సాక్షి :**

నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగిన కళా ఉత్సవంలో భాగంగా గుర్రంపోడు మండలంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల విద్యార్థిని స్పందన, వారి బృందం జిల్లా స్థాయిలో థియేటర్ ఆర్ట్స్ లో భాగంగా మొదటి బహుమతి గెలుపొంది రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని, పాఠశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థిని-వారి బృందాన్ని, ప్రిన్సిపల్ జి .రాగిణి , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రాగిణి , డి.దయాల్ ప్రకాష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వినాయకునికి ప్రత్యేక పూజలు



**దేవరకొండ,ఆగష్టు 04,మన సాక్షి :**

దేవరకొండ మండలంలోని గిరిజానగర్ తండా గ్రామ పరిధిలోని ఎర్ర బిచ్యా తండాలో కొలువుదీరిన మహా గణనాథుడిని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నేనావత్ నాగార్జున నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు.అనంతరం నాగార్జున నాయక్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నప్రదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు రత్నావత్ సంజీవ, రత్నావత్ బాసు, రత్నావత్ దస్రు, పాండ్య, కళ్యా, రవి, దేవోజి, కిషన్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు రాజు, గోపి, శంకర్, నవీన్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు. యువ నాయకుడు నాగార్జున నాయక్ రాకతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. స్థానికులు ఆయనను ఆప్యాయంగా పలకరించారు.

## ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**సూర్యాపేట,సెప్టెంబర్ 04,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాస్త్ర స్కూల్ లో గురువారం టీచర్స్ డే, వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించారు. శాస్త్ర స్కూల్ చైర్మన్ చంద్ర చంద్రశేఖర్ , మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. విద్యార్థులు విజయం సాధించడానికి కష్టపడి మార్గనిర్దేశం చేసే ఉపాధ్యాయుల త్యాగం ఎప్పటికీ మరవరానిది ప్రతి విద్యార్థి గురువుల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి. ప్రముఖ తత్త్వవేత్త, మహోన్నత విద్యావేత్త భారతదేశ రెండవ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను ఆనందపరిచారు. ఈ సందర్భంగా మొత్తం స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో శాస్త్ర స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్ ,ప్రిన్సిపల్ కరుణారావు, ఇన్చార్జ్ క్రాంతి కుమార్, సురేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పత్తి దిగుమతుల పై 50 శాతం పన్ను విధించాలని ధర్నా

**సూర్యాపేట,సెప్టెంబర్ 04, మన సాక్షి:**




పత్తి దిగుమతులపై 50 శాతం పన్ను విధించాలని, కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ విడుదల చేసిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు పత్తి దిగుమతులపై 11 శాతం పన్ను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం ఉన్న పన్నును రద్దు చేయడం వల్ల రైతాంగాన్ని కష్టాల్లోకి నెట్టడమేనని అన్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్ లో మద్దతు ధరలు లేక దళారులకు తమ ఉత్పత్తులను కారు చౌకగా అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా పెట్టిన పెట్టుబడులు చేతికి రాక దేశ రైతాంగం అప్పుల్లో కోరుక పోతుందని అన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో వేణుమాధవ్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారపోయిన వెంకట యాదవ్, సి పి యు ఎస్ ఐ (ఆర్ ఎం ) రాష్ట్ర కార్యదర్శి చామకూర నరసయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొప్పుల రజిత, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి,మేరెడ్డి కృష్ణారెడ్డి, మేకనబోయిన శేఖర్, చిట్లింకి యాదగిరి, సైదులు, మల్లయ్య, కామల్ల లింగయ్య, రాములు పాల్గొన్నారు.

## గణేశుని లడ్డు విజేత

**శంకర్‌పల్లి,సెప్టెంబర్ 04,మన సాక్షిబీ**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల రెడ్డి కాలనీలో గురువారం రాత్రి కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలంలో లడ్డూను పెద్దోళ్ల గోవర్ధన్ రెడ్డి రూ. 1 లక్ష ఒక వెయ్యికి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు బద్దం కృష్ణారెడ్డి లడ్డు విజేతకు లడ్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో బద్దం గోపాల్ రెడ్డి, ధర్మాన్నగారి గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరమా రెడ్డి, అనంతరెడ్డి, జైసింహ రెడ్డి, మాధవరెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, భక్కారెడ్డి, బసవరాజు, లక్ష్మయ్య, మహిళలు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04, మన సాక్షి:**



రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెప్పారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర రావు నాయక్ పాల్గొన్నారు.

# గంగమ్మ మృతి...నివాళులు అర్పించిన జూలకంటి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04, మన సాక్షి:**



మున్సిపల్ ఉద్యోగి సిపిఎం సానుభూతిపరురాలు గంగమ్మ (62) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. పట్టణంలోని సీతారాంపురంలో నివాసముండే గంగమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ సానుభూతిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని చెప్పారు. నివాళ్ళు అర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మగ్దూం పాషా, తాజా మాజీ కౌన్సిలర్ జానీ, మున్సిపల్ ఉద్యోగులు వెంకటయ్య, కోటయ్య, జానయ్య, కాలనీ పెద్దలు విష్ణుమూర్తి, శివ, ప్రదీప్, బిక్కన్ తదితరులు ఉన్నారు.

# జంతువుల సంక్షేమంకై ఎనిమల్ బర్త్ కేంద్రం

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 4, మన సాక్షి:**



అన్ని రకాల జంతువుల సంక్షేమం, సంరక్షణకై మిర్యాలగూడ పట్టణం సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని (జంతు జననం నియంత్రణ కేంద్రం) ఏర్పాటు చేయడం సంతోషమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు, స్టేరిలైజేషన్లు, జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు.కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు.ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రెబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడారు.

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్ కు దోచిపెడతారు..?

గ్రానైట్ వ్యాపారుల ఎదుట కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**కరీంనగర్ సెప్టెంబర్ 04మనసాక్షి :**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. చింతకుంట చెరువు వద్దకు వెళ్లి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతూ గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదన్నారు. బయటకు వెళ్లి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల వరకు గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసిందన్నారు. దాదాపు 350 నుండి 500 షాపుల వరకు డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉందన్నారు. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా అని ప్రశ్నించారు. గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారన్నారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరన్నారు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా... ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తానన్నారు. దీంతో ఖంగుతిన్న ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

# నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 4, మన సాక్షి :**



మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన దాదాపు100 సీసీటీవీ కెమెరాలను స్థానిక యమ్.ఎల్.ఏ బత్తుల లక్ష్మా రెడ్డి, యమ్.ఎల్.సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణతో కలసి పట్టణ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని ప్రధాన కూడలిలో, కాలనీలలో ఏర్పాటు చేసిన ఈ సిసిటీవీ కెమెరాలను పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసి కెమెరాల ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసిటివి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించినమని తెలిపారు. ప్రతి కాలనీలో వ్యాపార సముదాయాల్లో గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు.ఈ సందర్భంగా పట్టణ వ్యాపార సముదాయాల యజమానులు మరిన్ని నూతన సిసిటివి కెమరాలను ఏర్పాటుకు 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించి పలు రికార్డులు తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, 2 టౌన్ సీఐ రామనర్సయ్య,1 టౌన్ సీఐ నాగభూషణ్, రూరల్ సీఐ పి.యన్. డి ప్రసాద్, యస్.ఐలు, సిబ్బంది స్థానిక వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తులు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 మన సాక్షి :**



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. గురువారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం తీసుకురావడం జరిగిందని ,జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు మరణించినా మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, అవసరమైన పత్రాలన్నింటిని గతంతో పోలిస్తే లక్షన్నరకుపైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన జనాభాకు అనుగుణంగా

మున్సిపల్ సిబ్బందిని పెంచాలని జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పల్లె నిద్ర

**ధర్మారం,సెప్టెంబర్, 04,మన సాక్షి:**



ధర్మారం మండలం మేడారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఆదేశాల మేరకు , జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సూచనల మేరకు జగిత్యాల జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలువల తిరుపతిరెడ్డి ధర్మారం మండలం నంది మేడారంలో జరిగే పల్లె నిద్ర కార్యక్రమానికి ధర్మారం మండల ఇన్చార్జిగా పాల్గొనడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశం పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది ప్రతి ఒక్కరు వివిధ సంక్షేమ పథకాలను పొందాలని త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పోటీ చేయాలనీ సూచించడం జరిగింది ముఖ్య అతిథులుగా వచ్చిన వారిని శాలవాతోని సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తీగుల్ల సతీష్ రెడ్డి బిజెపి మాజీ మండల అధ్యక్షులు యాల్ల తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు సందన వేణి లక్ష్మణ్ ఐటీ సెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు కొలిపాక మణికంఠ, దేవి రాజలింగు, బిజెపి,మండల ఉపాధ్యక్షులు దేవి కుమురేష్ కర్రే లక్ష్మణ్, సమంతుల కిరణ్ కుమార్ సీనియర్ నాయకులు, ,వేల్పుల తిరుపతి, రాజయ్య, రమేష్, దూడ రాజు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని

దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ– మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.